


అనుపమ గుండెలు దడదడలాడుతున్నాయి! కాళ్ళు తడబడుతున్నాయి!

ఆకాశం వుండుండి మెరుస్తోంది. ఇంకా సన్నగా తుప్పర పడుతూనే వుంది. ఒంటిని కోస్తూ ఈదురుగాలి!

ఆమె కట్టుకున్న గంధంరంగు చీర పూర్తిగా తడిసిపోయింది.

ఒంట్లోంచి వస్తున్న చలికో, భయానికో ఆమె లేత పెదాలు సన్నగా కంపిస్తున్నాయి.

"సాయంత్రం టి.వి.లో తుఫాను హెచ్చరిక విని కూడా తను ఇల్లు వదిలి బయలుదేరడం బుద్ధి తక్కువ!" వందోసారి తనని తాను తిట్టుకుంది అనుపమ.

పొద్దున్న రామాలయంలో కలుసుకున్నప్పుడు మరీ మరీ చెప్పింది లత.

"సాయంత్రం ఆరింటికల్లా వచ్చేయ్! ఇద్దరం కలిసి భోంచేద్దాం. ఇంట్లో చుట్టాలు ఐదింటి బస్సుకు వెడుతున్నారు. చుట్టాలున్నారని పగలు భోజనానికి రావడానికి మొహమాట పడుతున్నావు నువ్వు"

చేతిలో కనకాంబరాల దండ లత తలలో సర్దుతూ "పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పేసానుగా. ఇక భోజనానికి ఎందుకులెద్దూ!" అంది లేత ఎండలో మెరుస్తున్న లత చెక్కిళ్ళపైన పుట్టిన రోజు కానుకని పెదవులతో ముద్రిస్తూ అనుపమ.

"చాల్లే! పెళ్ళవకుండానే మన నియమం తప్పాలని చూస్తున్నావేమిటి? అదేం కుదరదు"

అనుపమ, లత ఇద్దరూ ఒకటో తరగతి నుంచి ఇంటర్‌దాకా కలిసి చదివారు. దూరంగా టౌన్‌లో వుండి చదవాలని అక్కడితో చదువుకి ఫుల్‌స్టాప్ పెట్టాల్సి వచ్చింది వాళ్ళకి.

పదో క్లాసులో వుండగా వాళ్ళొక నియమం పెట్టుకున్నారు. పెళ్ళయ్యేదాకా పుట్టిన రోజు పండుగలు కలసి జరుపుకోవాలని. ఎవరి పుట్టిన రోజయితే వారింట్లో భోజనం చేయాలని.

ఈసారి లతా వాళ్ళింట్లో వాళ్ళ మేనమామ కుటుంబం వుంది. అందుకే మధ్యాహ్నం వాళ్ళింటికి భోజనానికి వెళ్ళడానికి మొహమాట పడింది అనుపమ. చుట్టాలు సాయంత్రం వెళ్ళి పోతూండడంతో రాత్రి రాక తప్పదని పట్టు పట్టుకు కూర్చుంది లత.

తల్లి తన అన్నయ్య కొడుకు పెళ్ళి తాంబూలాలకి ఏలూరు వెళ్ళింది. రాత్రి పది దాటితేనేగాని భోజనానికి రాడు తండ్రి. సాయంత్రం ఆరింటికి ఇంటికి తాళం పెట్టి లతా వాళ్ళింటికి బయలుదేరింది అనుపమ. అది అటు పల్లెటూరు, ఇటు మండల కేంద్రం కాని మధ్యస్థం వూరు. అనుపమ ఇల్లు ఈ కొసన వుంటే లతా వాళ్ళ ఇల్లు ఆ కొసన వుంది. తండ్రిపోయాక పొలం కౌలుకిచ్చేసి తక్కువ అద్దెకి చిన్న ఇంట్లోకి మారారు లత, ఆమె తల్లి. ఆ ఇల్లు ఊరి నుంచి విసిరేసినట్లుగా దూరంగా వుంది.

పట్నం వెళ్ళినప్పుడు తిసుకువచ్చిన స్ప్రే సీసా లత చేతిలో పెట్టి "మళ్ళీ ఒకసారి చెబుతాను. మెనీ హాపీరిటర్న్స్ ఆఫ్ దడే" అంటూ నవ్వింది అనుపమ.

స్నేహితురాళ్ళిద్దరూ పెరట్లో బాదం చెట్టు క్రింద కుర్చీలు వేసుకుని కబుర్లలో పడ్డారు!

చూస్తుండగానే ఆకాశంలో దట్టమైన మబ్బులు – పెద్దగా గాలి. "మళ్ళీ తుఫానుట! వచ్చే ముందే టి.వి.లో చెబుతున్నారు!" అంది అనుపమ.

"కుర్చీలు వరండాలో వేసుకుందాం. నా పుట్టిన రోజునాడు వర్షం కురవడం ఇదే మొదటిసారి. భలే థ్రిల్లింగ్‌గా వుంది నాకు!" సన్నగా మొదలయిన చినుకులు చూస్తూ సంబరపడిపోయింది లత.

వరండాలోకి జల్లు కొట్టేయడంతో లోపలికి వెళ్ళిపోక తప్పలేదు వాళ్ళకి.

అప్పటికే ఎనిమిదయి పోయింది. కరంట్ పోతుందేమో అని భయపడి వంటింట్లో పీటలు వేసి ఇద్దరికీ వడ్డించేసింది లత తల్లి.

"నువ్వూ పెట్టేసుకో అత్తయ్యా!" అంది అనుపమ.

"లేదమ్మా! ఈ రోజు గురువారం కదా! రాత్రి భోంచేయను నేను! మీ ఇద్దరూ సరదాగా భోంచేయండి. నువ్వొస్తేనే గానీ ఇంటికి పుట్టిన రోజు కళ రాదనుకో!" పాయసం రెండు స్టీలు కప్పుల్లో పోసి ఇద్దరి కంచాల దగ్గరకి జరుపుతూ నవ్వింది లత తల్లి.

కబుర్లలో కాలం తెలియలేదు.

భోజనాలు పూర్తి అయ్యేసరికి తొమ్మిది అయింది.

వర్షం ఉధృతం తగ్గింది.

"నాన్న వచ్చే వేళవుతోంది. ఇక నేను వెళతానే!" బయలుదేరింది అనుపమ.

"వాతావరణం బాగోలేక మరీ నిర్మానుష్యంగా వున్నట్లుంది. మీ ఇంటిదాకా తోడురానా?" ఇవతలకి వచ్చాక కనుచూపు మేరలో మనిషి కనబడకపోయేసరికి కంగారు పడింది లత.

"మళ్ళీ ఒంటరిగా నువ్వెలా వస్తావ్? వర్షం పెరగకుండా గబగబ వెళ్ళిపోతానులే!" లోపల భయంగా వున్నా స్నేహితురాలిని ఇబ్బంది పెట్టడం ఇష్టంలేక

# వ్యాధుల నివారణలో జాతి రాళ్ళు



అతి సాధారణంగా ఎక్కువమంది ఈ దీర్ఘకాలిక రోగముతో బాధపడుట లోక విదితమే. ఎక్కువ ఆకలి, ఎక్కువగా మూత్రం పోయుట, ఎక్కువగా దాహం వేయుట, అతినీరసం ఈ వ్యాధి ముఖ్యలక్షణాలు. శరీరంలో గల "గ్లూకోజ్" శరీరకణాలకు అందకుండా మూత్రము ద్వారా బయటకు పోవుట మరియు శరీరంలో "పాంక్రియాస్" గ్రంధిలో గల "ఇన్సులిన్" ఉత్పత్తిలో తేడాలు ఈ వ్యాధి లక్షణాలు.

## మధుమేహవ్యాధి

### ముఖ్యకారణాలు

ఇది వంశపారంపర్యంగా వచ్చు జబ్బు. మధ్య వయస్కులలో, మరియు ఎక్కువ బరువుగల వ్యక్తులలో ఈ జబ్బు గమనింపబడుచున్నది. మగవారికంటే ఆడవారు ఈ జబ్బుకు ఎక్కువగాలోనవుచున్నారు. పిల్లలకు కూడా ఈ జబ్బు వచ్చు అవకాశములు గలవు.

### మధుమేహవ్యాధి తీవ్రతను సూచించు గ్రహస్థితి గతులు

* జలరాశులైన, కర్కాటకం, వృశ్చికం, మీనరాశులలో రెండు మూడు చెడుగ్రహలుండుట ప్రధాన కారణము.

* లగ్నం నుండి ఆరవ ఇల్లు కిడ్నీలను వాటి ఆరోగ్య పరిస్థితిని తెల్పును. ఆరవ ఇంటిలో రెండు మూడు చెడు గ్రహాలుండుట.

* ఏడవ ఇల్లు అయిన తులారాశి యూరినరీ సిస్టమేను – కిడ్నీలను తెల్పును. అట్టితులలో రెండు మూడు చెడు గ్రహాలుండుట.

* షష్ఠాధిపతి – అష్టమస్థితి, లేదా అష్టమాధిపతి షష్టస్థితి, మధుమోహవ్యాధికి దారితీయును.

* లివర్‌ను తెల్పు గ్రహమగు గురుగ్రహ ప్రభావము మధుమేహవ్యాధి అవకాశాలను సూచించును. తుల, వృశ్చిక రాశులలో గురు గ్రహ బలం తగ్గిన లేదా చెడు గ్రహాలనీడ గురు గ్రహంపై సోకిన.

"వజ్రం" లేదా "వైక్రాంతమణి" ధరించుట వలన ఈ జబ్బు తగ్గే అవకాశం వుంది.

వెండిలో "పగడం – కనకపుష్యరాగాలు" ధరించుట వలన మధుమేహవ్యాధి పూర్తిగా నయమగు అవకాశాలు గల్గివున్నాయి.

సాయి శ్రీరామమూర్తి
విజయవాడ.

ముందుకు కదిలింది అనుపమ.

దారికి అటూ ఇటూ పొలాలు, తాడిచెట్లు, అక్కడక్కడ ఇళ్ళు. ఓక ఫర్లాంగు నడిచేటప్పటికి మళ్ళీ పెద్ద జల్లు.

ఆగి లాభం లేదు. మరో రెండు ఫర్లాంగులు నడిస్తే ఊళ్ళోకొచ్చి పడుతుంది.

చుట్టూ కీచురాళ్ళ రొద.

అనుపమ గుండెలు దడదడలాడుతున్నాయి.

కాళ్ళు తడబడుతున్నాయి.

ఆమె కట్టుకున్న గంధం రంగు చీర పూర్తిగా తడిసిపోయింది.

ఊరి వైపు నుంచి ఆమెకు ఎదురొచ్చిన ఇద్దరు కుర్రాళ్ళు సన్నగా ఈల వేసుకుంటూ ఆమె వెనక రావడం మొదలుపెట్టారు. పక్క ఊరి వాళ్ళలు వుంటారు. ఊళ్ళో అనుపమ వాళ్ళనెప్పుడూ చూడలేదు.

"అమ్మాయి అదిరిపోయేలా వుందిరోయ్!" వెనక మరీ దగ్గరగా వాళ్ళ మాటలు!

కర్రాళ్ళిద్దరికీ ఇరవైలోపే వుంటుంది వయసు. తనకన్నా చిన్నాళ్ళే. ఆ వర్షంలో ఆ ఏకాంతంలో వాళ్ళు వెనకే రావడం – ఆమె ఒంట్లో సన్నని ఒణుకు ఆరంభం అయింది.

"ఇందాక చూసిన మళయాళీ సినిమా మధ్యలో వేసిన బిట్‌లో అమ్మాయి కళ్ళ ముందే స్నానం చేస్తున్నట్టుందిరోయ్!"

"నీ మొహం – అది అమ్మాయా– పెద్ద డ్రమ్ము. అమ్మాయి అంటే ఇలా వుండాలి!"

"ఆ బ్లూ ఫిలిం బిట్లు చూసి అసలే రెచ్చిపోయి వున్నాను. నీ వర్ణనలతో ప్రాణం తీయకురా!"

ఇద్దరూ అనుపమ అందాలు పచ్చిగా వర్ణిస్తూ ఆమె వెనకే వస్తున్నారు.

అనుపమ నడక వేగం హెచ్చించింది.

"ఏయ్‌పిల్లా – ఆగు!" అనుకోకుండా ఆ ఇద్దర్లో ఒకడు ఆమె ఎదురుగా వచ్చి నిలబడ్డాడు.

రెండోవాడి ఊపిరి వెచ్చగా ఆమె భుజాలకు తాకుతోంది.

"ఎవరు మీరు – నన్ను వెళ్ళనీయండి. గట్టిగా అరుస్తాను!" దూరంగా కనిపిస్తున్న లైట్లను చూసి ధైర్యం కూడగట్టుకుంటూ అంది అనుపమ.

"నీ నోరు ఎలా మూయాలో మాకు తెలుసులే!" వెకిలిగా నవ్వుతూ తన నోటితో ఆమె పెదాలను నొక్కి పెట్టాడు ముందున్నవాడు.

ఆమె గింజుకోకుండా వెనక నుంచి ఒడిసి పట్టుకున్నాడు రెండోవాడు.

అనుపమ ప్రతిఘటించాలనుకుంది. తనను తాను ఎలాగైనా రక్షించుకోవాలనుకుంది.

అయితే ఆమె ప్రయత్నం విఫలం అయింది.

**ప్రాణం లేని బొమ్మలా వున్న ఆమెను తాడితోపులోకి ఈడ్చుకు వెళ్ళారు ఇంకా మైనారిటీ కూడా తీరని ఆ కుర్రాళ్ళు!**

** ** **

సుందరయ్యకి ఎంతో సంతోషంగా వుంది. ఐదొందలు పెట్టి తెచ్చిన ఫిలిం బాక్స్ – మూడో రోజుకూడా హౌస్‌ఫుల్ కలెక్షన్లతో క్రిక్కిరిసిపోతోంది హాలు! ఎవరూ చూడని చవకబారు పాత మళయాళం సినిమాకి పది నిమిషాల నిడివిగల బ్లూఫిల్మ్ బిట్స్ కలిపారు! అంతే కనక వర్షం.

ఇన్నాళ్ళూ టి.వి.ల వల్ల సినిమా హాలు లాభసాటిగా లేదని, అమ్మేద్దాం అని అనుకున్నాడు. టౌన్‌లో ఇలా బ్లూ ఫిల్మ్ బిట్స్ జతచేసి సినిమా హాళ్ళవాళ్ళు వేలు గడిస్తున్నారని తెలిసి ధైర్యం చేసి తనూ అటువంటిది తెప్పించాడు.

ఈ మూడు రోజులకే ఎలా లేదన్నా ఐదువేలు లాభం! ఇలా గడిస్తే ఏడాది తిరక్కుండా అమ్మాయి పెళ్ళి ఘనంగా చేసేయవచ్చు. ముగ్గురు చెల్లెళ్ళ పెళ్ళికి చేసిన అప్పులు తీర్చేసి ఈసారి ఇరవై నిముషాల బిట్స్‌వుండే పిక్చర్ తేవాలి. అంటూ మేనేజర్‌కి ఉత్సాహంగా చెబుతున్న ఆయన హాలు ఊడ్చే రత్తయ్య మోసుకు వచ్చిన వార్త విని కుప్పకూలిపోయాడు.

మర్నాడు ఒక్కగానొక్క కూతురు అనుపమ చితికి నిప్పంటించిన సుందరయ్య చింత నిప్పుల్లాంటి కళ్ళతో బ్లూ ఫిల్మ్ బిట్స్‌వున్న ఆ సినిమా రీలును కూడా నిప్పంటించాడు.